https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్

ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 325 బుధవారం 11-2-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.

# నేడే పోలింగ్!

**మునిసిపల్ ఎన్నికలకు సర్వం సన్నద్ధం**

**116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లు**

**52 లక్షల మందికి పైగా ఓటర్లు**

**2981 స్థానాలు.. 12,944 మంది పోటీ**



**హైదరాబాద్, పిబ్రవరి 10** తెలంగాణలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ప్రక్రియ కీలక ఘట్టానికి చేరుకుంది. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు కార్పోరేషన్ల పరిధిలోని వార్డు, డివిజన్లకు బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. మొత్తం 52,17,413 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అందులో మహిళలు 26,67,025 మంది, పురుషులు 25,49,750 మంది, ఇతరులు 638 మంది ఉన్నారు. అధిక సంఖ్యలో ఉన్న మహిళా ఓటర్లే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. 116 మునిసిపాలిటీల్లోని మొత్తం 2,582 వార్డులకు గానూ ఇప్పటికే 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఒక వార్డులో ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 2,569 వార్డుల్లో బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. మున్సిపాలిటీల్లో 10,719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఏడు కార్పోరేషన్ల పరిధిలో 414 డివిజన్‌లు ఉండగా రెండు చోట్ల ఏకగ్రీవమైంది. 412 స్థానాలకు నేడు పోలింగ్ జరుగుతుంది. 2225 మంది పోటీలో ఉన్నారు. మొత్తంగా 2,981 స్థానాలకు 12,944 మంది బరిలో ఉన్నట్లయింది. మునిసిపాలిటీల్లో 6017 పోలింగ్ కేంద్రాలను, కార్పోరేషన్లలో 2,174 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఎన్నికల ప్రక్రియలో 41,773 మంది పోలింగ్ సిబ్బంది, 1,379 మంది రిటర్నింగ్ అధికారులు పని చేస్తున్నారు.

మిగతా 3లో...

# అమరావతికి చట్టబద్ధత!

**చంద్రబాబుకు అమిత్ షా హామీ**

**పార్లమెంటులో గందరగోళంతో అనేక బిల్లులు ఆగిపోయాయి**

**మలివిడత సమావేశాల్లో రాజధాని బిల్లు పెడతామన్న కేంద్ర హోం మంత్రి**

**ఢిల్లీలో కేంద్ర మంత్రులతో సీఎం భేటీ**

**తొలుత జలశక్తి మంత్రితో సమావేశం**

**పోలవరం రెండో దశ నిధులకు అభ్యర్థన**

**నల్లమలసాగర్‌కు అనుమతులివ్వాలని వినతి**

**ఢిల్లీలో చంద్రబాబు సుడిగాలి పర్యటన**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** నవ్యాంధ్ర రాజధానిగా అమరావతికి సాధ్యమైనంత త్వరలో చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబుకు హామీ ఇచ్చారు. పార్లమెంటులో గందరగోళ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో అనేక బిల్లులు ఆగిపోయాయని.. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెడతామని ఆయన చెప్పినట్లు సమాచారం. మంగళవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6.30 వరకు సీఎం ఢిల్లీలో సుడిగాలి పర్యటన చేశారు. వరుసగా ఏడుగురు కేంద్ర మంత్రులను, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెర్రీని కలిశారు. అమిత్‌షాతో ఆయన నివాసంలో గంటపాటు చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను వివరించినట్లు తెలిసింది. జగన్ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వైనాన్ని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతలను భగ్నానికి వైసీపీ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఏపీలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే పలు నిర్ణయాలు తీసుకున్నప్పటికీ.. రెవెన్యూ లోటు భర్తీకి తలపెట్టిన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పార్లమెంటు భవనంలో భేటీ అయ్యారు. కేంద్ర బడ్జెట్ ను పార్లమెంటు ఆమోదించేలోపు రాష్ట్రానికి మరిన్ని నిధులిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బడ్జెట్‌కు ముందు తానిచ్చిన ప్రతిపాదనల్లో పలు అంశాలపై కేంద్రం స్పందించాల్సిందన్నారు. రాష్ట్రంలో మఖానా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను సీఎం కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని.. అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 5లో...


**కృష్ణా నీళ్లను ఏపీ దోచుకుంటుంటే..**

# రేవంత్ చోద్యం చూస్తున్నారు


**చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉంటే రాష్ట్రం హక్కులు రాసిస్తారా?**

**తెలంగాణ గొంతు కోస్తున్న కాంగ్రెస్, బీజేపీ**

**త్వరలో కృష్ణా బోర్డు ఆఫీసు ముట్టడి: హరీశ్**



**హైదరాబాద్, పిబ్రవరి 10** కృష్ణా జలాలను ఏపీ దోచుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ ప్యాలట?సలో కూర్చొని చోద్యం చూస్తున్నారని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. జనవరి 29 నాటికి ఏపీ 664 టీఎంసీల కృష్ణా జలాలను వాడుకుందన్నారు. తాత్కాలిక ఒప్పందం ప్రకారం ఏపీ 66 శాతమే వాడాల్సి ఉండగా 80 శాతం వినియోగిస్తుంటే రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గడ్డి పీకుతున్నారా అని ప్రశ్నించారు. ఇండెంట్లు, కృష్ణా బోర్డు అనుమతులు లేకుండానే ఏపీ ఇష్టారాజ్యంగా నీళ్లను తీసుకుపోతోందన్నారు. మన రాష్ట్ర వాటా 33 శాతం(174 టీఎంసీలు)లో ఇప్పటి వరకు 20 శాతం మాత్రమే వాడుకున్నారన్నారు. 'తెలంగాణలో పంటలు, పరిశ్రమల నీటి అవసరాలను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా? సర్కారు నడుపుతున్నారా.. సర్కస్ నడుపుతున్నారా?' అని ప్రశ్నించారు. వరుసగా రెండేళ్లలో అతి తక్కువ కృష్ణా జలాలను వినియోగించి రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకున్నారని, ఈ రాష్ట్రానికి సీఎం శాపంలా మారారన్నారు. చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉన్నంత మాత్రాన రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నారని అడిగారు. అడ్డగోలుగా ఏపీకి నీళు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కలిసి తెలంగాణ గొంతుకోస్తున్నాయని విమర్శించారు. ఆర్ఆర్ టాక్స్, స్కాంలు బయటపడతాయనే భయంతో రేవంత్ రెడ్డి కేంద్రం దగ్గర నోరు విప్పడం లేదని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేవలం కేసీఆర్ మీద పడి ఏడవడం తప్ప తెలంగాణ హక్కుల కోసం ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కృష్ణా బోర్డు లెక్కల్లోనూ మాయాజాలం కనబడుతోందని, ఏపీ 664 టీఎంసీలు వాడుకుందని మన అధికారులు లెక్కలు చూపిస్తే.. కృష్ణా బోర్డు మాత్రం 555 టీఎంసీలేనని చెబుతోందని, మిగతా 100 టీఎంసీల వెనక మర్మం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, త్వరలో కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.



## నరవణే పుస్తకంపై..పెంగ్విన్ పొంతన లేని వివరణలు!

**ప్రీ ఆర్డర్, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని వెల్లడి**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవణే పుస్తకం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ అంశంపై ఆ పుస్తక ప్రచురణకర్త 'పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా' 24 గంటల్లో రెండోసారి వివరణ ఇచ్చింది. ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని పేర్కొంది.

మిగతా 5లో...

**కేసీఆర్‌ను తొక్కుతానన్నావు కదా..**

# తొక్కి చూపించు

## కేంద్రం అడ్డం రాకుండా నేను చూసుకుంటా

- **హైకమాండ్ అనుమతివ్వలేదా? నీలో సత్తాలేదా?**
- **జైల్లో పెట్టడం చేతకాక పోతే రాజీనామా చెయ్**
- **సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్**
- **నేనెవరికీ దత్తపుత్రుడిని కాదు**
- **నా పేరు మార్చి పిలవడం రేవంత్ దిగజారుడుతనం**
- **మునిసిపోల్స్‌లో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు**
- **విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10** కేసీఆర్‌కు దత్త పుత్రుడినంటూ తనపై వ్యక్తిగతంగా దాడి చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతు న్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తానెవరికీ దత్తపుత్రుడను కాదని, తన తల్లితండ్రులు పెట్టిన పేరును మార్చే అధికారం ముఖ్యమంత్రికి లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లను చిప్పకూడు తినిపిస్తా, తొండలు వదులుతా, గుడ్లు పీకుతా, పేగులు మెడలో వేసుకొని తిరుగుతా, పది కిలోమీటర్ల లోతు భూమిలోకి తొక్కుతా అని అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నుంచి అనేక సభల్లో ముఖ్యమంత్రి ప్రతిజ్ఞలు చేశారని, దమ్ముంటే ఒక్కసారి తొక్కి చూపించాలని సవాలు విసిరారు. కేసీఆర్‌పై చర్యలకు కాంగ్రెస్ హైకమాండ్ అనుమతి ఇవ్వలేదా? లే నీలో సత్తాలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టాల్సిన బాధ్యత సీఎంగా రేవంత్‌రెడ్డిదేనని స్పష్టం చేశారు. చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యత నెరవేర్చలేక కేంద్రం మీద నెపం వేసి చేతులు దులుపుకోవాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని మండిపడ్డారు. "రేవంత్ తలచుకుంటే కేసీఆర్‌ను అరెస్టు చేయకుండా ఎవరు అడ్డుకున్నారు? కోర్టు అడ్డుకుందా? కేంద్రం అడ్డుకుందా? ఆయన ఎలా నాకు సవాల్ విసురుతున్నారు? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్‌పై దర్యాప్తులో కానీ, అరెస్టు చేసే ప్రక్రియలో కానీ కేంద్రం ఒక్క శాతం కూడా అడ్డం రాకుండా తాను చూస్తానని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ కలిసి పోటీ చేశాయని, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం పంచుకున్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. రాహుల్, సోనియా, ప్రియాంకల్లో ఒక్కరు కూడా ఇంతవరకు కేసీఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని ప్రస్తావించారు. కేసీఆర్‌ను అరెస్టు చేయడం ద్వారా రేవంత్‌రెడ్డి ఆ రెండు కుటుంబాల మధ్య ఒప్పందాలు జరగలేదని నిరూపించాలని సవాల్ విసిరారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేక, ప్రజలకు జవాబు చెప్పలేక రేవంత్‌రెడ్డి




తనను ఆడిపోసుకుంటున్నారని అన్నారు. అసలు రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డా? కిషన్‌రెడ్డా? అని ప్రశ్నించారు. రేవంత్‌ఖాన్ అని ముఖ్యమంత్రే గర్వంగా చెప్పుకున్నారని, పార్టీలు, జెండాలు, ఎజెండాలు మార్చడం ఆయనకు అలవాటేనని, నిన్న దయ్యం అన్నవాళ్లను నేడు దేవత అంటారని, ప్రధాని మోదీని ఒకరోజు ఆకాశానికి ఎత్తి మర్నాడు విమర్శించడం రేవంత్‌కు అలవాటేనని, మతం మార్చుకున్నా, రేవంత్‌ఖాన్ అని చట్టబద్ధంగా పేరు మార్చుకున్నా తనకు అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. తనకు తల్లితండ్రులు పెట్టిన పేరును, ఇంటి పేరును మార్చే అధికారం ముఖ్యమంత్రికి లేదన్నారు. రేవంత్‌పై తానెప్పుడూ వ్యక్తిగత దాడికి పాల్పడలేదని, ఆయన లాంటి దిగజారుడు రాజకీయాలు తానెక్కడా చూడలేదని మండిపడ్డారు.

**హైదరాబాద్‌లో**

## భూ ప్రకంపనలు!

**ఇళ్లలోంచి పరుగులు తీసిన జనం..**

**నిర్ధారించని అధికారులు**



**షాపూర్‌నగర్, ఫిబ్రవరి 10** హైదరాబాద్ నగర శివారు ప్రాంతమైన కుత్బు ల్లాపూర్ పరిధిలో మంగళవారం ఒక్కసా రిగా భూప్రకంపనలు చోటు చేసుకోవడం కలకలం రేపింది. ముఖ్యంగా గాజుల రామారం ప్రాంతంలోని మెట్‌కానీగూడ, ఆదర్శనగర్ ప్రాంతాల్లో రెండు, మూడు సెకన్ల పాటు భూమి కంపించడంతో స్థానికులు భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఉదయం 10గంటల సమయంలో భారీ శబ్దంతో భూమి కంపించినట్లు అనిపించిందని స్థానికులు తెలిపారు. రోడ్డుపై ఉన్న వస్తువులు కదలడం, ఇళ్లలో సామగ్రి కిందపడిపోవడంతో ఏం జరుగుతుందో అర్థంకాక ప్రజలు అయో మయానికి గురయ్యారు. ఈ అకస్మాత్తు పరిణామంతో అప్రమత్తమైన స్థానిక పాఠశాల విద్యార్థులు, కాలనీ వాసులు కేకలు వేస్తూ బయటకు వచ్చారు. భారీ శబ్దం భూకంపం వల్ల వచ్చిందా.. లేదా మరేదైనా పేలుడు ప్రభావమా.. అన్నది తెలియక ప్రజ లు ఆందోళన చెం దారు. కాగా, ఈ ఘటన పై తహశీల్దార్ అశోక్ కుమార్ స్పందిస్తూ.. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. భూకంపం సంభవిం చిందని ఇంకా నిర్ధారణ కాలే దని, మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకుని ధ్రువీకరించాల్సి ఉందని చెప్పారు.

# సమ్మర్ డిమాండ్ షురూ..

**విద్యుత్ ఫీడర్లపై అదనపు లోడ్ పడకుండా చర్యలు**

**మొదటిసారిగా 20కి పైగా సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు**

**గ్రేటర్‌లో అదనంగా 1,888 డీటీఆర్‌లు**

**టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ వెల్లడి**



**హైదరాబాద్ సిటీ:** నగరంలో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని, సమ్మర్ డిమాండ్ మొదలైందని, వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎండీ ముషారఫ్ ఫారూఖీ తెలిపారు. ఖైరతాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధానకార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. 33 కేవీ, 11 కేవీ ఫీడర్లపై లోడ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. 33కేవీ ఫీడర్లపై 300 యాంప్స్, 11 కేవీ ఫీడర్లపై 150యాంప్స్ లోడ్ మించకుండా చూడాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను టంగ్ టెస్టర్‌తో రీడింగ్ తీయడం మొదలు పెట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించామన్నారు. సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పనులు 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు ఈనెల 15 నాటికి పూర్తిచేస్తామన్నారు. బస్తీబాట కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో గ్రేటర్‌లో విద్యుత్ డిమాండ్ 5 వేల మెగావాట్లు దాటుతుందని అంచనా వేస్తున్నామన్నారు. అదనపు లోడ్ పడుతున్న సబ్ స్టేషన్లను గుర్తించామని, 20కి పైగా సబ్‌స్టేషన్లలో మొదటిసారిగా 16 మెగావోల్ట్స్ సామర్థ్యంగల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (పీటీఆర్) ఏర్పాటు చేశామని తెలిపారు. సమ్మర్ డిమాండ్‌కు అనుగుణంగా గ్రేటర్‌లో అదనంగా 1,888 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్) ఏర్పాటు చేశామన్నారు. వీటిలో రంగారెడ్డి జోన్‌లో 965, మేడ్చల్ జోన్‌లో 626, మెట్రోజోన్‌లో 297 డీటీఆర్‌లు ఉన్నాయన్నారు.

# 9 రోజుల్లో 961కోట్లు!

**మునిసిపల్ ఎన్నికలకు**

**మద్యం కిక్కుఇది గత ఏడాది కంటే 31 అధికం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాలు కొత్త రికార్డు నెలకొల్పాయి. ఈ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు (తొమ్మిది రోజుల్లోనే) రూ.961 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరగడం విశేషం. ఈ లెక్కన రోజుకు రూ.100కోట్ల చొప్పున అమ్మకాలు జరిగాయి. ఈ నెల 8వ తేదీ వరకు(8రోజులపాటు) జరిగిన అమ్మకాలు రూ.881 కోట్లు కాగా.. గత ఏడాది ఇదే ఎనిమిది రోజుల కాలంలో రూ.672 కోట్ల అమ్మకాలే జరిగాయి. అంటే.. ఏకంగా 31శాతం వృద్ధి నమోదైంది. వారం రోజుల్లోనే పోటీలో ఉన్న అభ్యర్థుల జేబుల నుంచి రూ.209 కోట్లు మద్యం దుకాణాలకు చేరాయి. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికల వేడి ప్రారంభమైనప్పటి నాటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు కిటకిటలాడుతుండగా.. అభ్యర్థులు తమ గెలుపు కోసం గుట్టుచప్పుడు కాకుండా మద్యం పంపిణీ చేయడంతో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. శనివారం ఒక్క రోజే రికార్డు స్థాయిలో రూ.205 కోట్ల అమ్మకాలు జరగ్గా, సోమవారం రూ.173కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. వాస్తవానికి మునిసిపల్ ఎన్నికల ప్రభావం జనవరి నుంచే స్పష్టంగా కనిపిస్తోంది. గత ఏడాది జనవరిలో రూ.2,984 కోట్ల అమ్మకాలు జరగ్గా.. ఈ ఏడాది జనవరిలో అవి రూ.3,325కోట్లకు పెరిగాయి. అంటే ఆ ఒక్క నెలలోనే రూ.341 కోట్ల వృద్ధి నమోదైంది. పోలింగ్‌కు ఒక్క రోజు ముందు అంటే.. మంగళవారం సాయంత్రం వరకు రూ.79 కోట్ల విక్రయాలు జరిగాయి. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నప్పటికీ.. ఎక్కువ మంది నేతలు ముందస్తుగా మద్యం నిల్వ చేసుకున్నట్లు తెలుస్తోంది. మద్యం విక్రయాల ధోరణిని పరిశీలిస్తే.. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు ఎక్కువగా లిక్కర్‌కే ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెల 1 నుంచి 9వ తేదీ వరకు 8.46లక్షల కేసుల లిక్కర్ అమ్ముడవగా.. గత ఏడాది అమ్మింది 6.29 లక్షల కేసులు మాత్రమే. అంటే.. లిక్కర్ విక్రయాల్లో 34శాతం పెరుగుదల ఉంది. మరోవైపు బీర్ల విక్రయాలు గత ఏడాది 12లక్షల కేసులపైగా ఉండగా.. ఈ సారి 9.5లక్షల కేసులకు పడిపోయింది.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..

**పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు**





**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 10, (మన సమాజం):** మున్సిపల్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నేడు జరిగే మున్సిపల్ నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను మంగళవారం సంబంధిత అధికారులు తరలించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం చుట్టూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ యంత్రాంగాన్ని అదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. 14 కేంద్రాల్లో 45 పోలింగ్ బూత్ లలో రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావ రణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిం చారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాస్ రావు, మందమర్రి తహసిల్దార్ సతీష్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# ఒవైసీ బ్రదర్స్ పొద్దుతిరుగుడు పువ్వులాంటోళ్లు

**అధికారంలో ఉన్న వారిచుట్టూ తిరుగుతారు: కవిత**



**హైదరాబాద్, ఫిబ్రవరి 10**

"తెలంగాణ ఏర్పడ్డాక.. కేసీఆర్‌తో కలిసి అధికారంలో పాలు పంచుకున్నారు.. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగట?గ్రతో జతకట్టారు. ఒవైసీ సోదరులు పొద్దుతిరుగుడు పువ్వుల్లాంటోళ్లు. అధికారంలో ఎవరుంటే వారిచుట్టూ తిరుగుతారు" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రాహుల్ గాంధీ.. కేంద్రంలో ఒవైసీలను వ్యతిరేకిస్తారని, ఇక్కడ ముఖ్యమంత్రి మాత్రం వారితో దోస్తానా చేస్తారని, అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కోసమే ఎంఐఎం అభ్యర్థిని పెట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ వర్గాలకు కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించలేదని, అయినప్పటీ ఒవైసీ సోదరులు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. గతంలో రాయల తెలంగాణ అని తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎం నేతలు అన్ని ప్రభు త్వాలతో అంటకాగుతున్నప్పటికీ.. పాతబస్తీ ప్రగతిపై దృష్టి పెట్టడంలేదని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో 123 మునిసిపాలిటీలుండగా.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సిద్దిపేట మునిసిపాలిటీకి మాత్రమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేసిందన్నారు. దీన్నిబట్టిచూస్తే.. అక్కడి ముఖ్యనేతకు సీఎంకు మధ్య ఉన్న స్నేహం బహిర్గతం అవుతోందని, ఏ ప్రభుత్వం ఉన్నా.. ఆ నేతకు మాత్రం పనులవుతున్నాయని ఆరోపించారు. ఈ నెల12న జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.


# కృష్ణాతీరంలో 3వేల ఏళ్లనాటి మహానగరం

**నల్గొండ జిల్లాలో వెలుగుచూసిన బృహత్ శిలాయుగం నాటి ఆనవాళ్లు..**

**చారిత్రక నగరిని గుర్తించిన ద్యావనపల్లి సత్యనారాయణ**

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10:**

నల్గొండ జిల్లా దామరచెర్ల మండలంలోని వీర్లపాలెం- వీరప్పగూడెం సరిహద్దుల్లో 3వేల ఏళ్లనాటి చారిత్రక నగరం ఆనవాళ్లు బయటపడ్డాయి. క్రీ.పూ 1000 ఏళ్లకు ముందు నుంచి క్రీ.శ 15వ శతాబ్దం వరకు విరాజిల్లిన ఈ మహానగరం ఆనవాళ్లను ప్రముఖ చరిత్రకారుడు ద్యావనపల్లి సత్యనారాయణ గుర్తించారు. ఆ ప్రాంతం సమీపంలోని ఇరుకుగూడెం వాసుల ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన ఆయన.. కృష్ణా తీరంలో పురాతన నగర శిథిలాలను కొనుగొన్నారు. అక్కడ వందలాదిగా కనిపించే బృహత్‌శిలా యుగంనాటి సమాధులు, ఆనాటి ఇనుప యుగపు సంస్కృతికి అద్దం పడుతున్నాయి. చనిపోయిన కులపెద్దల జ్ఞాపకార్థం వారు వాడిన వస్తువులు, ఆభరణాలను ఉంచి భారీ శిలలతో సమాధులను నిర్మించే ఆచారం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వీరుల సమాధుల వల్లే ఆ ప్రాంతాలకు వీర్లపాలెం, వీరప్పగూడెం పేర్లు వచ్చాయని ద్యావనపల్లి సత్యనారాయణ వివరించారు. కందూరి చోళుల కాలం నుంచి రేచర్ల పద్మనాయకుల కాలం వరకు ఇక్కడ కోటగోడలు, బురుజులు, దేవాలయాలు, బావులు, ఇళ్లు, శిల్పాలు కనిపిస్తున్నాయని ద్యావనపల్లి చెబుతున్నారు. ముఖ్యంగా కాకతీయుల కాలంలో ఈ ప్రాంతం ఒక ప్రముఖ వ్యాపార కేంద్రంగా, ధాన్యపు గిడ్డంగిగా సేవలందించింది. శత్రువుల నుంచి రక్షణ పొందేలా నిర్మించిన కోటగోడలు, ఆగ్నేయ దిశలోని ఎత్తైన బురుజులు ఇక్కడ ఉన్నాయి. అలాగే కోటకు కొంత



దూరంలో లక్ష్మీనరసింహాలయాన్ని గుర్తించారు. అయితే, ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ఈ ప్రదేశం ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. గుప్తనిధుల వేటలో దుండగులు జరుపుతున్న అక్రమ తవ్వకాల వల్ల చారిత్రక రాళ్లు ధ్వంసమవుతున్నాయి. దీనికి తోడు నిర్మాణాల కోసం, సమీపంలోని సిమెంటు ఫ్యాక్టరీ అవసరాల కోసం ఈ పురాతన శిలలను వినియోగించడంతో అనేక ఆనవాళ్లు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికైనా పురావస్తు శాఖ స్పందించి ఈ చారిత్రక మహానగరాన్ని పరిరక్షించాలని ద్యావనపల్లి సత్యనారాయణ కోరుతున్నారు.

# 27,712 మంది టీచర్లు టెట్ తప్పారు

**హాజరైన టీచర్లు 65,605 మంది**


**గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రాల్లో అర్హత 50శాతంలోపే**

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 27,712 మంది అర్హత సాధించలేదు. గత నెలలో జరిగిన ఈ పరీక్షకు 65,605 మంది ప్రభుత్వ టీచర్లు హాజరయ్యారు. వీరిలో 37,803 మంది ఉపాధ్యాయులు మాత్రమే అర్హత సాధించారు. టెట్ ప్రవేశపెట్టకముందు నియమితులై, ప్రస్తుతం ఐదేళ్లకు మించి సర్వీసు ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రెండేళ్లలోపు తప్పనిసరిగా టెట్ రాసి.. అర్హత సాధించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. లేదంటే సదరు ఉపాధ్యాయులు తమ ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు గత ఏడాది సెప్టెంబరులో కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా టెట్ ఫలితాల్లో పరీక్ష రాసిన ప్రభుత్వ టీచర్లలో 42.24శాతం మంది అర్హత సాధించలేకపోయారు. అందునా.. గణితం, సామాన్య శాస్త్రం, సాంఘ్నిక శాస్త్రం సబ్జెక్టులు బోధించే టీచర్లయితే 50 శాతం కూడా అర్హత సాధించలేకపోయారు. పరీక్షకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇతరులు కలిపి మొత్తంగా 1,95,181 మంది హాజరయ్యారు. వీరిలో 100270 మంది అర్హత సాధించారు. ఆ మేరకు మొత్తంగా టెట్ అర్హత శాతం 51.37శాతంగా నమోదైంది. గత జనవరిలో జరిగిన ఈ పరీక్షల ఫలితాలను పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ మంగళవారం విడుదల చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో పేపర్-1కు 25,387 మంది పరీక్ష రాయగా 19,557 (77.03న్న) మంది అర్హత సాధించారు. గణితం, సామాన్యశాస్త్రానికి సంబంధించిన పేపర్-2 పరీక్షకు 23,293 మంది హాజరవగా 11,444 (49.13న్న) మాత్రమే అర్హత సాధించారు. సాంఘిక శాస్త్రం పేపర్-3లో 16,925 మంది ఉపాధ్యాయుల్లో 6,892 (40.72న్న) మంది అర్హత సాధించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు అర్హత సాధించలేకపోయిన ఉపాధ్యాయులు మరో ఏడాదిన్నరలో మూడుసార్లు నిర్వహించనున్న టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుంది.

### నరవణే పుస్తకంపై..పెంగ్విన్

## పొంతన లేని వివరణలు!

### ప్రీ ఆర్డర్, పబ్లిష్ట్ పుస్తకం ఒకటి కాదని వెల్లడి




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 :** మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవణే పుస్తకం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ అంశంపై ఆ పుస్తక ప్రచురణకర్త 'పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా' 24 గంటల్లో రెండోసారి వివరణ ఇచ్చింది. ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని పేర్కొంది. తాజాగా ఇచ్చిన ప్రకటనలో.. విడుదల కాబోతున్న పుస్తకం(ఎనౌన్స్డ్ బుక్), ప్రి ఆర్డర్‌కు అందుబాటులో ఉన్న పుస్తకం, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని పేర్కొంది. మార్కెట్లో అన్నిచోట్ల కొనుగోలుకి అందుబాటులోకి వచ్చినప్పుడే పబి?ష్డగా పరిగణించాలని తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో పేర్కొంది. కాగా నరవణే పుస్తకం ప్రచురితం కాకుండానే సర్క్యులేట్ అవుతోందని సోషల్ మీడియాలో వస్తోన్న ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ప్రచురణ సంస్థ పెంగ్విన్ ఈమేరకు వివరణ ఇచ్చింది. ప్రచురితం కాని(అన్‌పబ్లిష్డ్) పుస్తకం రాహుల్‌గాంధీ వద్ద ఉందని వార్తలు వచ్చిన తర్వాత ఈ ఎఫ్ఐఆర్ నమోదు కావడం గమనార్హం. ఈ పుస్తకానికి రక్షణ శాఖ అనుమతి అవసరం. అయితే అనుమతి ఇవ్వలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పార్లమెంటు సముదాయంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గత వారం ఆ పుస్తకాన్ని ప్రదర్శించినప్పటి నుంచి దీనిపై వివాదం మొదలైంది. కాగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణే తన పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ ఈ వివాదంపై ఇచ్చిన ప్రకటనను సమర్థించారు. "ఇదే ఆ పుస్తకం స్థితి" అని ఎక్స్‌లో మంగళవారం పేర్కొన్నారు. పెంగ్విన్ ప్రకటనను దాంతో షేర్ చేశారు.

## అవినీతి సూచీలో 91వ స్థానంలో భారత్

### నిరుడు 38 స్కోరుతో 96వ స్థానం.. ఈసారి మెరుగు

### 2025 సూచీ విడుదలచేసిన ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్' తాజాగా విడుదల చేసిన అవినీతిమయ దేశాల జాబితాలో.. 2025 సంవత్సరానికిగాను భారత్ 91వ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇచ్చే సంస్కృతి, ప్రభుత్వ నిధుల మళ్లింపు, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం (నెపోటిజం), అవినీతిని ప్రశ్నించేవారికి, జర్నలిస్టులకు ఎంతవరకూ రక్షణ ఉంది అనే అంశాల ఆధారంగా దేశాలకు 0 (అత్యధిక అవినీతి) నుంచి 100 (అసలు అవినీతి లేని పరిస్థితి) దాకా స్కోరు ఇవ్వడం ద్వారా ఈ జాబితా రూపొందిస్తారు. ఇందులో భారత్ 39 స్కోరుతో.. మాల్దీవులు, మొరాకో, ట్యునీషియాతో సమానంగా 91వ స్థానంలో నిలిచింది. కిందటి ఏడాది స్కోరు (38)తో పోలిస్తే 2025లో భారత్ స్కోరు ఒక్క పాయింట్ మేర మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా అవినీతి సమస్య నానాటికీ పెరిగిపోతోందని.. అవినీతికి సంబంధించి ప్రపంచ దేశాల సగటు స్కోరు దశాబ్దకాలంలోనే అతి తక్కువగా 42కు పడిపోవడం, మూడింట రెండొంతుల దేశాల స్కోరు 50లోపే ఉండడం ఆందోళన కలిగిస్తోందని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ తన నివేదికలో పేర్కొంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో.. నానాటికీ పెరుగుతున్న అవినీతిపట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్టు.. పలు దేశాల్లో యువత ఈ అవినీతికి వ్యతిరేకంగా నిరసనలకు దిగుతున్నట్టు తెలిపింది. ఈ జాబితాలో 89 స్కోరుతో డెన్మార్క్ అతి తక్కువ అవనీతి ఉన్న దేశంగా అగ్రస్థానంలో నిలవగా.. ఫిన్‌లాండ్ (88), సింగపూర్(84),న్యూజిలాండ్(81),నార్వే(81)స్వీడన్(80), స్విట్జర్లాండ (80), లగ్జెంబర్గ్(78), నెదర్లాండ్స్(78) జర్మనీ(77) టాప్‌టెన్‌లో ఉన్నాయి.

# అమరావతికి చట్టబద్ధత!

**చంద్రబాబుకు అమిత్ షా హామీ**

**పార్లమెంటులో గందరగోళంతో అనేక బిల్లులు ఆగిపోయాయి**

**మలివిడత సమావేశాల్లో రాజధాని బిల్లు పెడతామన్న కేంద్ర హోం మంత్రి**


**ఢిల్లీలో కేంద్ర మంత్రులతో సీఎం భేటీ**

**తొలుత జలశక్తి మంత్రితో సమావేశం**

**పోలవరం రెండో దశ నిధులకు అభ్యర్థన**

**నల్లమలసాగర్‌కు అనుమతులివ్వాలని వినతి**

**ఢిల్లీలో చంద్రబాబు సుడిగాలి పర్యటన**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** నవ్యాంధ్ర రాజధానిగా అమరావతికి సాధ్యమైనంత త్వరలో చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబుకు హామీ ఇచ్చారు. పార్లమెంటులో గందరగోళ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో అనేక బిల్లులు ఆగిపోయాయని.. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెడతామని ఆయన చెప్పినట్లు సమాచారం. మంగళవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6.30 వరకు సీఎం ఢిల్లీలో సుడిగాలి పర్యటన చేశారు. వరుసగా ఏడుగురు కేంద్ర మంత్రులను, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెర్రీని కలిశారు. అమిత్‌షాతో ఆయన నివాసంలో గంటపాటు చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను వివరించినట్లు తెలిసింది. జగన్ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వైనాన్ని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతలను భగ్నానికి వైసీపీ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఏపీలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే పలు నిర్ణయాలు తీసుకున్నప్పటికీ.. రెవెన్యూ లోటు భర్తీకి తలపెట్టిన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పార్లమెంటు భవనంలో భేటీ అయ్యారు. కేంద్ర బడ్జెట్ ను పార్లమెంటు ఆమోదించేలోపు రాష్ట్రానికి మరిన్ని నిధులిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బడ్జెట్‌కు ముందు తానిచ్చిన ప్రతిపాదనల్లో పలు అంశాలపై కేంద్రం స్పందించాల్సిందన్నారు.

**కొబ్బరి సాగు అభివృద్ధికి 200 కోట్లివ్వండి..**

రాష్ట్రంలో మఖానా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను సీఎం కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని.. అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. సేంద్రియ సాగుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. 'పీఎం ప్రణామ్ పథకం కింద ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులివ్వండి. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల ఇచ్చే పీఎం ప్రణామ్ ప్రోత్సాహకాలివ్వాలి. 2024-25కు సంబంధించిన రూ.216 కోట్లు ఇవ్వాలి. సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించాం. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లల్లో సేంద్రియ సాగుకు సమ్మతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్లు సాయం చేయండి. కొబ్బరి ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు ఆధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలి. కొబ్బరి రైతులకు లాభం చేకూర్చేలా.. సుమారు 15 వేల మందికి ఉపాధి కలిగించేందుకు ప్రాసెసింగ్ పార్క్, మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్లు పని చేస్తాయి. 'పర్ డ్రాప్.. మోర్ క్రాప్' పథకం కింద పెండింగ్‌లో ఉన్న రూ.695 కోట్లను విడుదల చేయండి. ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపురి మామిడికి కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్లు కూడా విడుదల చేయాలి. ధరలు పడిపోవడంతో ఇబ్బందులు పడ్డ తోతాపురి రైతులకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వాటాను కలిపి రూ.200 కోట్లు చెల్లించాం' అని చెప్పారు.

**రైల్వే మంత్రికి వినతులు..**

వైజాగ్-విజయవాడ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్‌ను మంజూరు చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విన్నవించారు. 'విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలి. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం కొత్త రైల్వేలైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీ పెంచాలి. తిరుపతి మీదుగా విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ సర్వీసు నడపాలి. వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వండి. అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్‌ను ఏర్పాటు చేయండి. బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలి. వైజాగ్ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ విడుదల చేయాలి. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలి. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలి. ఉత్తర-దక్షిణ భారతాలను కలుపుతూ ఇటార్సీ-విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకరించాలి. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలి. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను అనుసంధానించేలా పలు కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలి' అని కోరారు. ఇటీవల బడ్జెట్‌లో ఏపీ గుండా వెళ్లేలా మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

**లాభాలబాటలో స్టీల్‌ప్లాంట్..**

కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో పార్లమెంటులో భేటీ అయిన సీఎం.. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టడానికి సహకరించినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక సాయం, రాష్ట్ర ప్రభుత్వ మద్దతు, కార్మికులు-ఉద్యోగుల పట్టుదల, శ్రమతో లాభాలు సాధ్యమయ్యాయని వివరించారు. పైగా స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేస్తోందని చెప్పారు. భవిష్యత్‌లోనూ ఇదే విధమైన తోడ్పాటు, సహకారాన్ని అందించాలని కోరారు. ఆయా భేటీల్లో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కూటమి ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు, కలిశెట్టి అప్పలనాయుడు, బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, కేశినేని చిన్ని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీకే పార్థసారథి, తెన్నేటి కృష్ణప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ, జీఎం హరీశ్, శ్రీభరత్, వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ ఉన్నారు.

**స్వచ్ఛభారత్ నిధులివ్వండి..**

స్వచ్ఛ భారత్‌లో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. వేస్ట్ మేనేజ్మెంట్, జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు తీసుకున్న చర్యలను తెలియజేశారు. 'స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0' కింద రూ.276 కోట్ల ఖర్చుతో జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌కు కార్యాచరణ రూపొందించాం. స్వచ్ఛ భారత్ మిషన్-2.0లో భాగంగా కేంద్ర వాటా కింద రూ. 105 కోట్లు మంజూరు చేయాలి' అని కోరారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన విశాఖ మెట్రోకు సానుకూలంగా స్పందించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కాగా విశాఖ మెట్రో నిర్మాణానికి చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని.. వాటిని త్వరగా పరిష్కరించాలని కోరినట్లు సీఎం మీడియాకు చెప్పారు.

**ఢిల్లీకి మంత్రి లోకేశ్**

మంత్రి లోకేశ్ మంగళవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు హుటాహుటిన వెళ్లారు. ఢిల్లీలో ఆయన పలువురు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. బుధవారం తిరిగి అమరావతి చేరుకుంటారు.





# నేడే పోలింగ్!

**మునిసిపల్ ఎన్నికలకు సర్వం సన్నద్ధం**

**116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లు**

**52 లక్షల మందికి పైగా ఓటర్లు**

**2981 స్థానాలు.. 12,944 మంది పోటీ**



**హైదరాబాద్, పిబ్రవరి 10** తెలంగాణలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ప్రక్రియ కీలక ఘట్టానికి చేరుకుంది. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు కార్పొరేషన్ల పరిధిలోని వార్డు, డివిజన్లకు బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. మొత్తం 52,17,413 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అందులో మహిళలు 26,67,025 మంది, పురుషులు 25,49,750 మంది, ఇతరులు 638 మంది ఉన్నారు. అధిక సంఖ్యలో ఉన్న మహిళా ఓటర్లే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. 116 మునిసిపాలిటీల్లోని మొత్తం 2,582 వార్డులకు గానూ ఇప్పటికే 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఒక వార్డులో ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 2,569 వార్డుల్లో బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. మున్సిపాలిటీల్లో 10,719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఏడు కార్పొరేషన్ల పరిధిలో 414 డివిజన్‌లు ఉండగా రెండు చోట్ల ఏకగ్రీవమైంది. 412 స్థానాలకు నేడు పోలింగ్ జరుగుతుంది. 2225 మంది పోటీలో ఉన్నారు. మొత్తంగా 2,981 స్థానాలకు 12,944 మంది బరిలో ఉన్నట్లయింది. మునిసిపాలిటీల్లో 6017 పోలింగ్ కేంద్రాలను, కార్పొరేషన్లలో 2,174 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఎన్నికల ప్రక్రియలో 41,773 మంది పోలింగ్ సిబ్బంది, 1,379 మంది రిటర్నింగ్ అధికారులు పని చేస్తున్నారు. పోలీస్ శాఖ భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేసింది. సమస్యాత్మకమైన 8,191 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యా నాయక్ వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన రోజు నుంచి రెండున్నర కోట్ల రూపాయల విలువైన నగలు, నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. 1,19,68,200 నగదు, రూ.1,04,81,164 మద్యం, రూ.15,68,085 విలువైన డ్రగ్స్, రూ.16,29,550 విలువైన నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమస్యలు, ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం పౌరులకు టోల్‌ఫ్రీ నంబర్ 92400-21456ను కేటాయించారు. టీఈ పోల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనిద్వారా పోలింగ్ కేంద్రాలను గుర్తించవచ్చు. ఓటర్ స్లిప్పులను జనరేట్ చేసుకోవచ్చు.



# ఒకే నెలలో మూడు సినిమాలు..

# కృతిశెట్టి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చేనా..?

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

# హైప్ పెంచుతున్న మాస్టర్ మహేంద్రన్ వసుదేవసుతం టీజర్



దేవి సినిమాతో చైల్డ్ యాక్టర్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు మాస్టర్ మహేంద్రన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న చిత్రం వసుదేవసుతం. వైకుంఠ్ బోను డైరెక్ట్ చేస్తున్నాడు. టాలీవుడ్ యాక్టర్ సత్యదేవ్ ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశాడు. ఈ కథ ధర్మానికి అడ్డొస్తే మేనమామ అయినా.. లక్షల బంధుగణమైనా.. ఎదురుగా కోట్ల సాయుధులే ఉన్నా.. ధర్మ హింస తథైవచ అన్న శ్రీ కృష్ణుడిదే కాదు.. ధర్మాన్ని కాపాడేందుకు ఎంతటి మారణ హోమానికైనా ఎదురెళ్లే యువకుడిది అంటూ సాగుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. గుడి, గుప్త నిధి చుట్టూ తిరిగే సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగన్నుట్టు టీజర్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, జాన్ విజయ్, మీమ్‌గోపి, తులసి, టార్జన్, రామరాజు, భద్రమ్, జబర్దస్త్ రాంప్రసాద్, శివన్నారాయణ, దువ్వాసి మోహన్, సుమేత బజాజ్, అంబికావాణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ గా నిలువబోతున్నట్టు టీజర్ ద్వారా తెలిసిపోతుంది. ఈ మూవీ రిలీజ్ డేట్‌పై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. ఈ చిత్రాన్ని రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై ధనలక్ష్మి బాదర్ల నిర్మిస్తున్నారు.



# అన్నీ ఇక్కడే నేర్చుకున్నా!

'మనస్సినక్కరే' (2003) అనే మలయాళ చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేసింది అగ్ర కథానాయిక నయనతార. ఆ తర్వాత తమిళ, తెలుగు భాషల్లో అగ్ర కథానాయికగా పేరు తెచ్చుకుంది. ముఖ్యంగా 'చంద్రముఖి' 'గజిని' చిత్రాలు ఆమె కెరీర్‌ను మలుపుతిప్పాయి. ఇక అక్కడి నుంచి దక్షిణాదిలో అగ్ర నాయికగా చెలామణీ అయింది. అభిమానులు ఆమెను లేడీసూపర్‌స్టార్ అని ప్రేమగా పిలుస్తుంటారు. నయనతార ఇండస్ట్రీకి వచ్చి నేటితో 22 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఈ భామ అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ నోట్‌ను విడుదల చేసింది. 'నేను కెమెరా ముందుకొచ్చి 22ఏండ్లు గడచిపోయాయి. ఈ ప్రయాణం ఇంతదూరం సాగుతుందని అస్సలు ఊహించలేదు. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాతే వృత్తిపరంగా, వ్యక్తిగతంగా పరిణితి లభించింది. ఇక్కడే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నా. ఓ రకంగా సినీరంగం నాలో ధైర్యాన్ని నింపింది. నన్ను కొత్తగా పరిచయం చేసింది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికి కృతజ్ఞతలు' అని నయనతార పేర్కొంది.

# ఆ చాన్స్ వస్తే బాగుంటది!

'సాధారణంగా ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి అంటే ముక్కోణపు ప్రేమకథ అనుకుంటారు. కానీ ఈ సినిమాలో ఓ యూనిక్ పాయింట్ ఉంటుంది. అదేంటో ఇప్పుడే చెప్పకూడదు. సినిమా చూసి తెలుసుకోవాల్సిందే' అని చెప్పింది శ్రీనిధి శెట్టి. ఆమె సిద్ధు జొన్నలగడ్డ సరసన ఓ నాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'తెలుసుకదా' ఈ నెల 17న విడుదలకానుంది. నీరజా కోన దర్శకురాలు. ఈ సందర్భంగా గురువారం పాత్రికేయులతో ముచ్చటించింది శ్రీనిధిశెట్టి. యాక్షన్, రక్తపాతం ఉన్న కేజీఎఫ్, హిట్-3 వంటి చిత్రాల తర్వాత ఓ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ చేయడం సరికొత్త అనుభూతి అని చెప్పింది. ఈ సినిమాలో తాను రాగ అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తన క్యారెక్టర్‌లో కొంచెం గ్రేషేడ్స్ కనిపిస్తాయని తెలిపింది. 'ఈ సినిమాలోని కొత్త పాయింట్ ప్రతీ ఒక్కరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. లవ్, ఎమోషన్స్, కామెడీ.. ఇలా అన్ని అంశాల కలబోతగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. సిద్ధు జొన్నలగడ్డకు సినిమాకు సంబంధించిన ప్రతి క్రాఫ్ట్‌పై అవగాహన ఉంది. ఆయన టైమింగ్ బాగుంటుంది. ఇక రాశీఖన్నా క్రమశిక్షణ కలిగిన నటి. తన ఆహారపు అలవాట్లు, వర్కవుట్స్ అన్నీ పద్ధతిగా ఉంటాయి' అని శ్రీనిధి శెట్టి పేర్కొంది. వెంకటేష్-త్రివిక్రమ్ సినిమా కథానాయికగా ఎంపికయ్యారనే వార్తలపై స్పందిస్తూ 'నిజంగా ఆ విషయం నాకు తెలియదు. ఆ సినిమా ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా.

